
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక

APTEL/2011/39851

# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 239 | మంగళవారం, 10-3-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 8 | వెల రూ. 5/-




# పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావాలి

**రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన ప్రణాళికలు రూపొందించు కోవాలి**

**కొత్త తరహా నేరాలు పెరగకుండా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలి**

**"శాంతి భద్రతలు కాపాడటంలో తెలంగాణ ఒక మెరుగైన రాష్ట్రంగా గుర్తింపు**



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చెప్పారు. రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన కార్యాచరణపై చర్చించి ప్రణాళికలు రూపొందించు కోవాలని పోలీసు శాఖకు సూచించారు. ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ 2026 కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఫ్యూచర్ రెడీ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించారు. పోలీసింగ్‌కు సంబంధించి భవిష్యత్తులో చేపట్టాల్సిన మార్పులు, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. సాంకేతిక పరి జ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త తరహా నేరాలు పెరగ కుండా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలని సీఎం చెప్పారు. నేరాలను నిరో ధించడం, నేరస్థులను త్వరగా గుర్తించడా నికి ఏ ఐ టెక్నా లజీని వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పోలీస్ అకాడమీ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టంను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. "శాంతి భద్రతలు కాపాడటంలో దేశంలో తెలంగాణ ఒక మెరుగైన రాష్ట్రంగా గుర్తింపు పొందింది. అందుకు పోలీసు శాఖను అభినందిస్తున్నా. అయితే, 2047 లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా ఎంపవర్ కావలసిన అవసరం ఉంది. ఫ్యూచర్ రెడీ కోసం పోలీసు శాఖ చేసిన ప్రతిపాదనలు, అనుసరించాల్సిన విధానం, దానికి చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి నేతృత్వంలో రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శితో కూడిన కమిటీని నియమిస్తాం. ఆర్థిక, న్యాయ, సాంకేతిక, పరిపాలన పరమైన అంశాలను చర్చించిన తర్వాత చట్టరూపం కల్పించే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది. పోలీసు శాఖను ఎంపవర్ చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడంలో ఇబ్బంది లేదు. కానీ ఫలితాలొచ్చే విధంగా ఆ నిధులు సద్వినియోగం అవుతాయన్న ఒక విశ్వాసం కల్పించాలి. మనకున్న ఫిజికల్ క్రైమ్, మన ఎకోసిస్టమ్ ఆధారంగా మాన్యువల్స్ రాసుకున్నాం. ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పులొచ్చాయి. నేర స్వరూపమే పూర్తిగా మారిపోయింది. సైబర్ క్రైమ్, డ్రగ్స్ వంటి కొత్త సమస్యలొచ్చాయి. పోలీసు అధికారులు మొట్టమొదట సమస్య ఏంటో అర్థం చేసుకోగలిగితే సగం సమస్య పరిష్కారమైనట్టే. సమస్య అర్థంకానప్పుడు వేగంగా పరిష్కరించాలని ప్రయత్నించినా ప్రయోజనం ఉండదు. ఉద్యోగం వచ్చింది కదా అని సమాజంతో పనిలేదన్న భావన రావొద్దు. బాధ్యత మరింతగా పెరిగిందని గుర్తించాలి. ఉద్యోగం వచ్చిందని ఆటో మోడ్‌లోకి వెళ్లి రిలాక్స్ అయ్యారంటే నష్టం జరుగుతుంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా లాంటి మెట్రోపాలిటన్ నగరాలు అనేక సమస్యలతో సతమతవుతున్నాయి. మెట్రో నగరాల్లోని పరిస్థితులను పోలీసు శాఖ కచ్చితంగా నేర్చుకోవలసిన అంశాలున్నాయి. ప్రజలు సమస్య వచ్చినప్పుడు మొట్టమొదటగా సహాయం కోసం చూసేది పోలీసుల వైపే. అది పోలీసుల్లోని మంచి తనం కావొచ్చు. వ్యవస్థ కావొచ్చు. తీవ్రవాదం లేదా ఇతర సమస్యలను ఎదుర్కొనడానికి గ్రేహౌండ్స్, ఆక్టోపస్, నార్కోటిక్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఇలా రకరకాల వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం.

## మూసీని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు క్షమించవు

**పేదవాడి ఇల్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదన్న ముఖ్యమంత్రి**

**నష్టపోయిన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని వెల్లడి**

**నల్లచెరువు ప్రారంభోత్సవంలో గంగాహారతి ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి**







**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలో చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండొచ్చని, నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పేదవాడి ఇల్లు కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశం మాత్రం కాదని తెలిపారు. కూకట్‌పల్లి నల్లచెరువు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. హైడ్రా ఈ నల్లచెరువును సుందరంగా పునరుద్ధరించి తీర్చిదిద్దింది. మొదటగా కూకట్‌పల్లి నల్లచెరువు వద్దకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి పనులను పరిశీలించారు. నల్లచెరువుకు గంగాహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, హైడ్రా కమిషనర్ రంగనాథ్, సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్ సృజన స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కూకట్‌పల్లి నల్లచెరువు మొత్తం 29.58 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా 15 ఎకరాలు అన్యక్రాం తమైంది. దీనిపై స్థానికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందడంతో హైడ్రా ఆక్రమణలను తొలగించి చెరువుకు పునరుజ్జీవం పోసింది. అన్యక్రాంతమైన చెరువు భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని సుందరంగా తీర్చిదిద్దడంతో ప్రస్తుతం నల్లచెరువు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. మూసీ నదిని పునరుద్ధరించకుంటే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. బీజేపీ ప్రభుత్వాలు గంగా రివర్‌ఫ్రంట్, సబర్మతి రివర్‌ఫ్రంట్, సరయూ రివర్‌ఫ్రంట్ అభివృద్ధిని చేపట్టలేదా? అని ప్రశ్నించారు. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధిని మాత్రం ఎందుకు వ్యతిరేకిస్తున్నారన్నారని నిలదీశారు. మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించటమంటే తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేయటమే విమర్శలు గుప్పించారు. ఈ ప్రక్రియలో ఎవరికైనా నష్టం జరిగితే మంచి పరిహారం ఇచ్చి ఆదుకుంటామని స్పష్టం చేశారు.

## ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలి

**ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యం**

**ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్ష**



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడా కారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూని వర్సిటీ నిర్మాణాలు ఉండా లని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. క్రీడలకు అవసరమైన మైదానాలు, యూనివర్సిటీ, శిక్షణ తదితర అంశాలపై క్రీడాశాఖకు సంబంధించి ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడంపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలిం చిన ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియం ను పునరుద్ధరించడంతో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూని వర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసర మైన ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, క్రీడాకారులకు శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని ఆదేశించారు.

## నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు

**బంగాల్ పర్యటన ముగిసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు అవకాశం**

**ఐదు ప్రాంతాల్లో మొదటిసారి అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్**

**స్థానిక పండుగలను దృష్టిలో ఉంచుకుని తేదీల నిర్ణయం**



**న్యూఢిల్లీ :** దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ఈ వారం ప్రకటించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి. అసోం, కేరళ, తమిళనాడు, బంగాల్ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందని సమాచారం. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి ఎన్నికల సంఘం బృందం బంగాల్?లో పర్యటిస్తోంది. ఆ బృందంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సంధు, వివేక్ జోషి కూడా ఉన్నారు. బంగాల్‌లో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన తర్వాత ఈ బృందం మార్చి 10న దిల్లీకి తిరిగి వెళ్లనుంది. అక్కడ ఎన్నికల ఏర్పాట్లపై అన్ని రాష్ట్రాల్లో సమీక్ష పూర్తి చేసిన తర్వాత ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశముందని ఎన్నికల సంఘం వర్గాలు పేర్కొన్నాయి. ఇప్పటికే అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల్లో ఎన్నికల సన్నాహకాలను ఎన్నికల కమిషన్ పరిశీలించింది. ఇప్పుడు బంగాల్ సమీక్ష అనంతరం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఆ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ కాలపరిమితులు కూడా ముగింపుకు చేరుకుంటున్నాయి. అసోం అసెంబ్లీ గడువు మే 20న ముగియనుంది. కేరళ అసెంబ్లీ కాలపరిమితి మే 23న ముగుస్తుంది. తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుండగా, బంగాల్ అసెంబ్లీ కాలపరిమితి మే 7న ముగియనుంది. అలాగే కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో కూడా ఎన్నికలు జరగనున్నాయి.

## ఎల్ పి జి బుకింగ్ గడువు 21 నుంచి 25 రోజులకు పెంపు

**ఉత్పత్తి పెంచాలని రిఫైనరీలకు సర్కార్ ఆదేశం**

**అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టడమే లక్ష్యం**



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌లను అరికట్టే ఉద్దేశంతో ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల బుకింగ్ గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచినట్లు సోమవారం ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'గతంలో 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునేవారు, ప్రస్తుతం 15 రోజులకే బుకింగ్ చేస్తున్న సందర్భాలు ఉన్నాయని' పేర్కొన్నాయి. అంతేకాదు, ఎల్‌పీజీ ఉత్పత్తిని వేగవంతం చేయాలని ప్రభుత్వం రిఫైనరీలను ఆదేశిం చింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, భారత్ కొత్త ఎల్‌పీజీ భాగస్వామ్య దేశాల కోసం అన్వేషిస్తోంది. ఇప్పటికే అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే మొదలైన దేశాలు భారత్‌కు ఎల్‌పీజీ విక్ర యించేందుకు ముందుకు వచ్చాయని తెలుస్తోంది. ముడి చమురు ధరలు బ్యారె ల్‌కు 130 డాలర్ల మార్కును దాటితే తప్ప, దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినంత నిల్వలు ఉన్నందున ధరల పెరుగుదల ఉండకపోవచ్చని పేర్కొన్నాయి. , చాలా వరకు ముడి చమురు ధరలు బ్యారెల్‌కు సుమారు 100 డాలర్లు వద్ద ఉండవచ్చని అంచనా వేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

## రాజ్యసభ ఎంపీలుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**రాజ్యసభ సభ్యులుగా నియామకపత్రం అందుకున్న వేం నరేందర్‌రెడ్డి, సింఘ్వీ**

**ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపిన నరేందర్ రెడ్డి**


**అసెంబ్లీ ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణపత్రం**



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈరోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియగానే ఇద్దరు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసెంబ్లీ ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యులుగా సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నియామకపత్రం అందుకున్నారు.

## ఇరాన్ కొత్త సుప్రీంగా ఖమేనీ

**రెండో కుమారుడు మొజ్తబా ఎన్నిక**



ఇజ్రాయెల్, అమెరికాతో యుద్ధం భీకరంగా సాగుతున్న వేళ ఇరాన్ తన కొత్త సుప్రీం లీడర్‌ను ఎన్నుకుంది. అమెరికా హెచ్చరికలను భేఖాతరు చేస్తూ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తబా ఖమేనీని కొత్త నేతగా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌తో పాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై అమెరికా, ఇరాన్ దాడులు మరింత తీవ్రమయ్యాయి. ఇరాన్‌లోని చమురు నిల్వ కేంద్రాలపై దాడుల కారణంగా వెలువడుతున్న పొగలు పర్యావరణానికి పెను ముప్పు అనే ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఆపరేషన్ గణపతి

**ఆచూకీ కోసం ప్రభుత్వాల ముమ్మర యత్నాలు**

**పోలీసులకు అతి పెద్ద సవాల్‌గా మారిన ఆపరేషన్ గణపతి**

**ఆచూకీ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కంటి మీద కునుకు లేదు**



**హైదరాబాద్(సామాజిక తెలంగాణ ప్రతినిధి):** 'ఆపరేషన్ గణపతి'. ప్రస్తుతం తెలంగాణ పోలీసుల ముందున్న అతి పెద్ద సవాల్. నాలుగు దశాబ్దాలకు పైగా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన గణపతి ఆచూకీ ఇప్పటికీ తెలుసుకోలేకపోవడం ప్రభుత్వాలు వెలితిగానే భావిస్తున్నాయి. ఇటీవల దిల్లీలో జరిగిన సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కూడా గణపతి గురించి ప్రత్యేకంగా చర్చించారు. అంతేకాదు లొంగిపోయేలా చూడాల్సిన బాధ్యత మీదేనంటూ తెలంగాణ పోలీసులకు చెప్పినట్లు సమాచారం. అయితే ఇటీవల మావోయిస్టులు భారీగా లొంగిపోతున్నారు.

## దేవరకొండ పట్టణంలో వేసవిలో ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలి : ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** దేవర కొండ పట్టణం మున్సి పాలిటీలో ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మొదటి సర్వసభ్య సమా వేశం నిర్వ హించారు. దేవరకొండ పట్టణం మీనాక్షి చౌరస్తా వద్ద ఎమ్మెల్యే బాలు నాయక్ మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ కమిషనర్ మున్సిపల్ సిబ్బందితో కలిసి ప్రగతి ప్రణాళికలో భాగంగా జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ అధ్యక్షతన కమిషనర్ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సాల్వాలతో సత్కరించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రానున్న వేసవిలో పట్టణ ప్రజలకు నీటి సమస్యను రాకుండా చూడాలని మున్సిపల్ చైర్మన్ కమిషనర్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే బాలు నాయక్ సూచించారు. పట్టణంలో ఉన్న అన్ని వార్డులలో కౌన్సిలర్లు ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న అందుబాటులో ఉండాలని, వేసవిలో ఎండలు మండుతున్న తీరు చాలా ఎక్కువగా ఉందని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో కౌన్సిలర్లు ప్రజల వద్దకు వెళ్లి వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రోడ్లను ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో త్వరలోనే పూర్తి చేస్తామని పున్న శైలజ అన్నారు. దేవరకొండ పట్టణ ప్రజలకు వేసవి సమయంలో నీటి సమస్య రాకుండా చూస్తామని పున్న శైలజ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఏఈ రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ జువే రియా తబుసుం వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ బోరు.. దర్జాగా కబ్జా

**నన్ను అడిగే నాధుడు లేరు**

**నేను ఎవ్వరికీ భయపడను**

**మాజీ జిల్లా కోఆప్షన్ నిర్వాహకం**



**టేక్మాల్, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** ప్రజలే దేవుళ్ళు ప్రజా సమస్యలే మా సమస్యలు గా భావిస్తాం అంటూ ప్రగల్బాలు పలుకుతూ గద్దెనెక్కి ప్రజా ధనాన్ని సైతం తన ఖాతాలో వేసుకోవడం కొందరు ప్రజా ప్రతినిధులకు అలవాటుగా మారింది. టేక్మాల్ మండల పరిధిలోని కుసంగి గ్రామంలో ఓ నాయకుడు నన్ను అడిగే దమ్ము ఎవరికీ ఉందనుకున్నాడో..లేక పంచాయతీ పరిధిలోని ఆస్తులని తనవే అని భావించాడో తెలియదు గాని గ్రామ పంచాయతీకి సంబంధించిన సింగల్ ఫేస్ మోటర్ ను తొలగించి ఏకంగా బోరును సైతం సొంతం చేసుకున్నాడు ఈ నాయకుడు. మెదక్ జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ యూసుఫ్, గ్రామ సర్పంచ్ గా తల్లి నీ గెలిపించుకొని ద్విపాత్ర భినయం చేశారు. ఆ సమయంలోనే సింగల్ ఫేస్ మోటర్ గ్రామ ప్రజానీకానికి సరఫరాను తొలగించి తన ఇంటికి సొంతంగా వాడుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఈ బోరును తానే వేయించానని తనకు మాత్రమే హక్కు ఉందని దబాయిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఎవరి హయాంలో వేసిన ఆ బోరు గ్రామస్తులందరిదీ అవుతుందని వారు అంటున్నారు.

**గ్రామపంచాయతీ కార్యదర్శి వివరణ..**

పై విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసును వివరణ కోరగా అది నేను ఇక్కడికి రాకముందు నుంచే అలాగే కొనసాగుతుందని ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు

**న్యాయమూర్తి మాధవిలత**



**భువనగిరి, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఎ.జయరాజు వారి, సూచనల మేరకు సంస్థ కార్యదర్శి వి.మాధవి లత రాయగిరిలోని సహృదయ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. వయోవృద్ధుల ఆశ్రమంలో ఆశ్రయం తీసుకుంటున్న వయోవృ ద్ధులతో, ముఖాముఖి జరిపి వారికి,అందిస్తున్న వసతులపై సమీక్షించి వారికి తగు సంరక్షణ మరియు ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి వివిధ పథకాల లబ్ధిని వారికి అందించేలా ఆశ్రమ నిర్వాహ కులు చూడాలని తెలియజే శారు మరియు, ఆశ్రమంలో వసతులు లేమిని గుర్తించి వాటిపై యాజమాన్యం తగు చర్యలు తీసుకొని తగిన వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ఆశ్రమ మేనేజర్ రఫీ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



మందమర్రి మార్చి 9 (సామాజిక తెలంగాణ): రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన డబుల్ బెడ్ రూమ్ కాలని వాసి చంటి మల్లీశ్వరి కుటుంబానికి మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారు.ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బాదితురాలి కుటుంబ పరిస్థితిని యూత్ కాంగ్రెస్ నాయకులు వద్లూరి సునీల్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన వివేక్ వెంకటస్వామి 10 వేల రూపాయలు పట్టణ కాంగ్రెస్ నాయకుల ద్వారా సోమవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి ఆదిలాబాద్ మాజీ జనరల్ సెక్రటరీ సోతుకు సుదర్శన్, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, మాజీ పిసిసి సభ్యులు గుడ్ల రమేష్, చెన్నూరు మాజీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ వద్లూరి సునీల్ కుమార్, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు సాగర్, పట్టణ యువజన నాయకులు రాయబారపు కిరణ్, పానుగంటి లక్ష్మణ్, ఎర్ర రాజు, ధనుక్, రాజేష్, సతీష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో కౌన్సిలర్లకు సన్మానం



**ఆర్మూర్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శ్రీ అనంత ఆంజనేయ స్వామి వయోవృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన ముగ్గురు కౌన్సిలర్లకు వయోవృద్ధుల సంఘ భవనంలో 8 వ వార్డు కౌన్సిలర్ డిచ్పల్లి దినేష్, 9 వ వార్డు కౌన్సిలర్ పోచంపేట్ శ్రీను, 24 వ వార్డు కౌన్సిలర్ మెడిదాల రవి గౌడ్ కౌన్సిలర్లకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి వారిని ఘనంగా సోమవారం సన్మానించడం జరిగింది.అనంతరం వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు మల్యాల పోశెట్టి మాట్లాడుతూ వయవృద్ధుల సంఘ భవనం నిర్మాణం కొరకు ఆర్థిక సహాయం అందజేసిన 9 వ వార్డు కౌన్సిలర్ పోచంపేట్ శ్రీను కు 24 వ వార్డు కౌన్సిలర్ మెడిదాల రవి గౌడ్ కు వయోవృద్ధుల సంఘం తరపున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిలర్లు మాట్లాడుతూ.. వయోవృద్ధుల సంఘం తరపున మమ్మల్ని (కౌన్సిలర్లు) ఘనంగా సన్మానించినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. వార్డులు వేరైనా గ్రామం ఒకటే గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధులను మా నాయకుల ద్వారా తెప్పించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని అన్నారు. అదేవిధంగా వయోవృద్ధుల సంఘంకు కావలసిన నిధులను మంజూరు అయ్యే విధంగా మా నాయకులతో మాట్లాడి మీకు కావాల్సిన నిధులను మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సంఘం అధ్యక్షులు మల్యాల పోశెట్టి, ఉపాధ్యక్షులు గడ్డం పవన్ రెడ్డి, కార్యదర్శి వెల్మల నడిపి మల్లయ్య, కోశాధికారి లక్కారం పోశెట్టి, కార్యవర్గ సభ్యులు ఆకుల నడిపి రాజన్న, బుస గొల్ల భూమన్న, టీవీ సాయన్న, గుండ్ల నారాయణ, గడ్డం మారుతి రెడ్డి, గోజూర్ చిన్న భూమన్న, అమ్మక పేట నడిపి గంగారం (పెదరాయుడు) అంకాపురం పెద్దబాజన్న, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే బాలు నాయక్

- 10 కోట్ల రూపాయలతో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ గోదాం నిర్మాణం
- ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ద్వారా దేవరకొండ నియోజకవర్గానికి 50 వేల ఎకరాలకు సాగునీరు
- ఎస్ఎల్బీసీని పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం



**దేవరకొండ, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు షేర్ పల్లి రోడ్డు సమీపమున రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ నిధులనుండి మంజూరైన 10 కోట్ల రూపాయలతో 10,000 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ సోమవారము శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు మెరుగుపరచడం రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సదుపాయం కల్పించడంలో ఈ గోదాం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత బలాన్ని చేకూర్చుందని, గోదాం నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు మాజీ జడ్పిటిసిలు మాజీ మున్సిపల్ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్లు నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసాపేట్ లో కనుల పండుగగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**మూసాపేట్, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కూకట్పల్లి అసెంబ్లీలోని మూసాపేట్ డివిజన్లో భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏర్పాటు చేసినటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు మరియు మాజీ కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళలు అందరిని సన్మానించి వారికి చీరలు స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మూసాపేట్ డివిజన్ పూర్వ అధ్యక్షులు పిట్ల మనోహర్ బిజెపి సీనియర్ నాయకులు భూమశీడ్ల జీవన్,కిషోర్, యాదగిరి, ఐలయ్య, రవి గౌడ్ ప్రశాంత్ రెడ్డి కృష్ణ యాదవ్ అబ్బాస్ రాజేందర్ రవి శ్రీను, బిజెపి నాయకులు మరియు మహిళ రాష్ట్ర నాయకురాలు దుర్గ భవాని, డివిజన్ నాయకురాలు రాజేశ్వరి, చంద్రకళ, రాధిక, జ్యోతి, బాలమని, తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకుంట - సర్పంచ్ ముధం రవి





**సిరిసిల్ల, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ఉర్దూ మీడియం పాఠశాల మరియు అంగన్వాడీ వద్ద తాగునీటి సౌకర్యం కోసం కొత్త బోర్ వెయ్యడానికి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ బోర్ ఏర్పాటుతో అక్కడ ఉన్న నీటి కొరత సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ కార్యక్రమం సర్పంచ్ ముదాం రవి, ఉపసర్పంచ్ చిటుకుటి మల్లయ్య , వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, అలాగే ఉర్దూ మీడియం పాఠశాల సిబ్బంది & అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

# పోరాడి పెన్షన్ను సాధించుకుందాం

**పెన్షన్ పెంపు కోసం మార్చి 13 న నిరాహార దీక్షలు**

**ఛలో హైదరాబాద్కు వికలాంగులంతా తరలిరావాలి**

**ఎన్పీఆర్ డి జిల్లా కార్యదర్శి కే యశోద, ఉపాధ్యక్షులు టి యాదగిరి**

**టేక్మాల్, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** పోరాడి వికలాంగులకు పెంచి ఇస్తానన్న పెన్షన్ను సాధించుకుందామని, ఎన్పీఆర్ డి మెదక్ జిల్లా కార్యదర్శి యశోద అన్నారు. సోమవారం టేక్మాల్ మండల పరిధిలోని కార్లుర్ గ్రామంలో, వికలాంగుల సదస్సుకు ఆమె హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, 6000 ఇస్తానని మోసం చేసిందని, ప్రభుత్వ మెడల్ వంచి పోరాడి పెన్షన్ను సాధించుకుందామని, ఆమె పిలుపునిచ్చారు. వికలాంగుల పెన్షన్తో పాటు చేయూత పెన్షన్స్ పెంచాలని డిమాండ్ చేస్తూ మార్చి 13 న హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద వికలాంగుల సామూహిక నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా కార్యదర్శి కే యశోద,ఉపాధ్యక్షులు టి యాదగిరి తెలిపారు. టెక్మల్ మండలం కాదులూరు గ్రామంలో ఎన్.పి .ఆర్.డికార్యకర్తల సమావేశం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 27 నెలలు అవుతున్న పెన్షన్స్ పెంచడం లేదు. 2023 డిసెంబర్ నుండే పెన్షన్ పెంచుతామని చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక హామీని అమలు చేయకుండా వికలాంగులను మోసం చేశారు.బడ్జెట్లో నిధులు కేటాయించకుండా ప్రభుత్వం వికలాంగుల పట్ల చిన్న చూపు చూస్తుంది. కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 26 నెలల నుండి చేయూత లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ పెంచుతు ప్రభుత్వం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్, బడ్జెట్ పెంపు కోసం మార్చి 13 న ఇందిరా పార్క్ వద్ద జరిగే నిరాహార దీక్షలో జిల్లాలోని



వికలాంగులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, కేశమ్మ,ఎల్లమ్మ,రమేష్, మల్లయ్య,కిష్టయ్య, చిన్న నవీన్ తదితరులు పాల్గొన్నారు

## నకిరేకల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**నల్గొండ బ్యూరో, మార్చి 9 (సామాజిక తెలం గాణ):** నిర్వహించిన 2K రన్ కార్యక్రమాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం జెండా ఊపి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొని ఉత్సాహంగా పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ద్వారా పట్టణాలు, గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పట్టణాల్లో పారిశుధ్యం మెరుగుపరచడం, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ఈ ప్రణాళిక యొక్క ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలంతా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, యువత మరియు పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్

**బషీర్ బాగ్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా హైదరాబాద్ డీఈవో కార్యాలయంలో టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ ప్రెసిడెంట్ కె.ఆర్ రాజ్ కుమార్, సెక్రటరీ ఎం. భాస్కర్, జాయింట్ సెక్రెటరీ జయంతి రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా హైదరాబాద్ డీఈవో రోహిణి కి జాయింట్ సెక్రెటరీ జయంతి రెడ్డి, అరుణ, విజయలక్ష్మి, సుగుణ రెడ్డి కేక్ కట్ చేసి, పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముజ్జయిద్, రమేష్, సుదర్శన్, శివ, అరుణ జ్యోతి, అఖీలాహ్మద్, ప్రవీణ, అర్చన, హైమవతి, ఉమాదేవి, మంజు , అజ్మత్, శేషిరత్న, రాణి, హేమవతి, రేణుక, గిరిజ, కుమారి లావణ్య, స్వాతి, వల్లిస్వరూప, సరస్వతి, శ్రీలత అపర్ణ, ఉష, కుమారి కౌసర్ తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జూట్ బ్యాగుల శిక్షణ కేంద్రం జనగామ ఆరవ డివిజన్లో ప్రారంభం



**గోదావరిఖని, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** ఈ రోజు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సేవా సమితి సమితి నుండి తిరుపతి పాల్గొనగా జూట్ బ్యాగుల కోచర్ సుజాత పాల్గొని రిబ్బన్ కట్ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనగామ లింగయ్య జనగామ రాజేశం బొడ్డు చంద్రయ్య బొడ్డు లక్ష్మయ్య జనగాం ఎల్లస్వామి జనగామ జనగామ మధునయ్య జనగామ శ్రీలత జనగామ సుగుణ బీమా స్రవంతి దాసరి ప్రవళిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గృహిణికి సన్మానం



**జమ్మికుంట టౌన్, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజు రాబాద్ ఏసీపీ మాధవి శనిగరపు సారమ్మ ని తన కూతురిని డిపార్ట్మెంట్లో చేర్పించి నందుకు వారి తల్లీని సన్మానించారు. కుటుంబ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ సమాజంలో చైతన్యం కలిగించేలా మహిళలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రతి గృహిణి కుటుంబ బాధ్యతలను నిర్వర్తించడమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడాలని, ముఖ్యంగా గ్రీన్ కార్యక్రమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలని ఆమె ఆకాంక్షించారు.చివరగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆది జాంబవంతుడు అరుంధతి సేవ సమితి రామగుండం కార్పొరేషన్ ఏరియా అడక్ కమిటీ కన్వీనర్ గాకోటగిరి పాపయ్య మాదిగ



**గోదావరిఖని, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ)** : ఆధ్వర్యంలోనేడు బస్టాండ్ కాలనీ మాదిగ కుల బంధువులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో వివిధ వార్డు నుండి ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది. జరగబోయే ఉగాది పండుగ పురస్కరించుకొని పోచమ్మ బోనాల పండుగ గోదావరిఖని మెయిన్ చౌరస్తా పోచమ్మ గుడి దగ్గర భారీ ఎత్తున మాదిగల కులదైవమైన పోచమ్మ తల్లి బోనాల పండుగఘనంగా నిర్వహించడం కోసం మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. రేపటి నుంచి గోదావరిఖనిలో ఉన్న మాదిగ వాడలు తిరుగుతూ కుల బంధువులు ఆడపడుచులను ఇంటింటికి తిరిగి కలుస్తూ జరగబోయే ఉగాది పోచమ్మ బోనాల జాతర ఘనంగా నిర్వహించాలని అన్ని వార్డుల నుంచి ఒకటే రోజు పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు వాయిదాలతో బాన సంచలతో పోచమ్మ బోనాల జాతర వాడవాడల ఊరేగింపుతో బయలుదేరి ఉదయం 10:00 గంటల నుండి సాయంకాలం ఐదు గంటల వరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తా అన్ని వార్డుల నుంచి వచ్చే పోచమ్మ తల్లి బోనాలను ఎదుర్కొని ఆడబిడ్డలకు కానుకను అమ్మవారిని సమర్పించే వరస్త్రాలను గాజులను అందించడం జరుగుతుంది. ఆది జాంబవంతుని అరుంధతి సేవ సమితి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా మాదిగ కుల సంఘాలకు అతీతంగా అందర్నీ ఆహ్వానించి ఈ బోనాల పండుగను విజయవంతం చేయాలని ఇంటింటికి వెళుతూ ప్రతి వాడల ప్రచార కార్యక్రమం రేపటి నుంచి నిర్వహించడం జరుగుతుంది. తాత్కాలికంగా ఈ కమిటీ కన్వీనర్ గా కోటగిరి పాపయ్య మాదిగగారిని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు మొలుగూరి వీరయ్య మాదిగ, ఐ ఎన్ టి యు సి నాయకులు ఆరెపల్లి శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఉప్పులేటి పర్వతాలు మాదిగ మాదిగ హక్కుల దండోరా నాయకులు వడ్లురి శ్రీనివాస్ మాదిగ, సీనియర్ విలేకరి కనుకుంట్ల రమేష్ మాదిగ, తెలుగుదేశం నాయకులు చిటికెల రాయలింగు, లెనిన్ నగర్ పెద్దమనుషులు దాసరి రాజయ్య, వినోబా నగర్ పెద్దలు పల్లె రాజయ్య మాదిగ, ఫొటోస్ కాలనీ రామచందర్ మాదిగ, ఇనుముల దేవరాజు మాదిగ, చంద్రబాబు నాయుడు కాలనీ చిలుక రవి మాదిగ, పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి





**మందమర్రి, మార్చి 9 (సామాజిక తెలంగాణ):**
మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా,మరొకరు తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాలకు చెందిన బర్ల శంకర్ (64) తన భార్య రాజేశ్వరితో కలిసి ద్విచక్ర వాహనంపై మంచిర్యాల నుండి మందమర్రి మీదుగా నెన్నెలకు వెళ్తుండగా పట్టణంలోని హైవేపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్ రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న బర్ల శంకర్ తలకు తీవ్ర గాయాలై ఘటన స్థలంలోనే మృతి చెందారు. వాహనం వెనుక కూర్చున్న ఆయన భార్య రాజేశ్వరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు మృతుడి కుమారుడు కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిజెపి మాజీ కార్పొరేటర్ కేతినేని సరళ ఆధ్వర్యంలో కనుల పండుగగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




**అమీర్పేట్,(సామాజిక తెలంగాణ) :** అమీర్పేట్ బిజెపి మాజీ కార్పొరేటర్ కేతేనేని సరళ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కనీ విని ఎరుగని రీతిలో కనుల పండుగగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు మహిళా మణులతో కేక్ కట్ చేయించారు మహిళా మణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు కేతినేని సరళ వచ్చిన విశిష్ట అతిథులకు ఘనంగా శాలువాలతో సత్కరించి పూల బొకేను అందజేశారు మహిళలు ఆటపాటలు తంబోల పలువురు మహిళలు సందేశాన్ని వివరించారు ఈ సందర్భంగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ ముందుగా అమ్మ అనే గొప్పతనాన్ని ఇచ్చిన మొట్టమొదటి వ్యక్తి మహిళ అని అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ప్రభుత్వాలు ఇస్తున్న పథకాలతో పాటు మీ స్వయం శక్తితో ఎదగాలని అప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని అన్నారు అనంతరం కేతినేని సరళ ఆధ్వర్యంలో మహిళలు ఉత్సాహంగా స్టేజిపై ర్యాంప్ వాక్ నిర్వహించారు తెలంగాణ పాటలతో మహిళలు మంచి ఉత్తేజంతో ఆడి పాడారు అమీర్పేట్ బిజెపి మాజీ కార్పొరేటర్ కేతినేని సరళ అంటేనే ఒక బ్రాండ్ అని ప్రజలకు ఆమె నిస్వార్థ సేవలు చేస్తున్నారని ఆమె మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఆమెకు శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ అమిత రాణి, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ బంగారు శృతి, బండారు విజయలక్ష్మి, శ్యామ్ సుందర్ గౌడ్, డాక్టర్. హరి దేవరాయ చౌదరి ప్రొఫెసర్ బిజెపి మహిళా మోర్చా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలి

### తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్




**భువనగిరి, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** మహిళా దినోత్సవ వేడుకలు నవభారత్ యూత్ అసోసియేషన్ మై భారత్ సంయుక్తంగా స్థానిక ఎస్టి హాస్టల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుం డాలని ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో పాటు మీ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు, కార్యక్రమంలో రిటైర్డ్ ఏసి డబ్ల్యు




వసంత కుమారి, జెండర్ కోఆర్డినేటర్ రమణ, బి డి,కే, డాక్టర్ నితీష అడ్వకేట్ ఎర్రం లక్ష్మి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్, ఉమెన్స్ డే సందర్భంగా, కేక్ కట్ చేసిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అనంతరం విద్యార్థులకు, బహుమ తులను అందజేశారు.

# బొడ్మట్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

### మల్లారెడ్డి హాస్పిటల్ పాలకవర్గం సర్పంచ్ తలారి అవినాష్







**టేక్మాల్, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బోడ్మట్‌పల్లి గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ ఏర్పాటు చేయించారు గ్రామ ప్రజలకు 102 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది. జనరల్ మెడిసిన్ దగ్గు జ్వరాలు సంబంధించి 20 మంది, ఆపరేషన్ అవసరం ఉన్న వాళు ్ళ 11మంది, ఆర్థపెడికి ప్రాబ్లెమ్ ఉన్న వాళ్ళు 19 మంది, కళ్ళ సమస్య ఉన్న వాళ్ళు 22 మంది, చెవి గొంతు సమస్య ఉన్న వాళ్ళు 9 మంది, చర్మ సమస్య ఉన్న వాళ్ళు 13 మంది
చిన్న పిల్లలు పిడ్యట్రిక్ 8 మంది
**టోటల్ 102**
31 మంది హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేసుకోవడానికి ఆపరేషన్ చేయించుకోవడానికి ఇంట్రెస్టేడ్ ఉన్నవారు వీరికి బస్సు ఏర్పాటు చేసి హాస్పిటల్‌కు తీసుకువెళ్లడం జరుగుతుంది. వైద్య పరీక్షలు నిర్వహించడానికి మన గ్రామానికి విచ్చేసిన మల్లారెడ్డి హాస్పిటల్ వారికి పాలక వర్గం శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## అన్నదానం-మహాదానశీ - గౌరవ సీనియర్ న్యాయవాది (AGP), కౌన్సిలర్ ఉప్పు స్వరూప రాజన్న అన్నదానం కార్యక్రమం






**పెద్దపల్లి, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ఆవరణలో గౌరవ పెద్దపెల్లి జిల్లా కోర్టు జడ్జ్ శ్రీమతి సునీత కుంచాలమేడం గారి నిర్ణయం మేరకు ప్రతి సోమవారము నిర్వహించే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ - పెద్దపెల్లి జిల్లా అన్నదాన కార్యక్రమంలో భాగంగా అన్నదాత సీనియర్ న్యాయవాది (AGP) పెద్దపల్లి మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి & శ్రీ ఉప్పు స్వరూప - రాజన్న గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గౌరవ ఎజిపి శ్రీ ఉప్పు రాజన్న మాట్లాడుతూ ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి జిల్లా కోర్టు జడ్జ్ శ్రీమతి కుంచాల సునీత మేడం గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం... ఏది లోపించినా బ్రతకగలం. కానీ ఆహారం లోపిస్తే బ్రతకలేం. దానాలన్నింటిలోకి అన్నప్రసాద దానం చాలా గొప్పది అన్నారు. ఆకలితో ఉన్నవాడికి పట్టెడంత అన్నం పెడితే వచ్చే పుణ్యం ఎన్ని యజ్ఞాలు చేసినరాదనీ మన పూర్వీకులు, పెద్దలు చెప్పేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాకుండా ఆనాడు తెలుగు జాతి ప్రజల ఆరాధ్య దైవం, అన్న గారు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు అనతి కాలంలోనే ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలందరికీ ఆకలి బాధ ఉండకూడదనే 1 రూపాయికే కిలో బియ్యం వంటి గొప్ప మహోన్నతమైన పథకాన్ని ప్రవేశపెట్టి చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. అదేవిధంగా మనందరం అటువంటి మహానుబావుడి అడుగుజాడల్లో నడుస్తూ, వారి స్ఫూర్తితో సేవా దృక్పథంతో మెలగాలన్నారు. అనంతరం 300 మందికి భోజనాలు చేశారు.
అన్ని దానాలలో కెల్లా మహా అన్నదాన కార్యక్రమం అత్యంత శ్రేష్టమైనదని, ఇటువంటి ఈ మంచి కార్యక్రమంలో మాకు, మా కుటుంబ సభ్యులకు అవకాశం కల్పించినందుకు గౌరవ జడ్జి మేడం గారికి, న్యాయవాదులకు,కోర్టు సిబ్బందికి మరియు ప్రజలందరికీ మా అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## వాక్సాప్ పాఠశాల విద్యార్థులకు జమ్మికుంట ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు అవగాహనా సదస్సు కార్యక్రమం

**జమ్మికుంట టౌన్, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** వాక్సాప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఫైర్ సర్వీస్ విభాగం అధికారులు విద్యార్థులకు అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు మరియు రక్షణ పద్ధతుల గురించి





విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు ఎలా సంభవిస్తాయి. వాటిని ఎలా నివారించాలి. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి వంటి విషయాలను ప్రాక్టికల్ డెమోతో వివరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఫైర్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ మరియు వాక్సాప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సమల ప్రతాప్ రెడ్డి, ప్రిన్సిపాల్ అనుగు రమణ రెడ్డి, డైరెక్టర్ సమల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా భద్రతా అంశాలపై మంచి అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అధికారులకు స్కూల్ యాజమాన్యం అభినందిస్తూ, ఫైర్ సర్వీస్ విభాగానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం పెద్దగట్టుతండాలో వ్యాపారులకు అవగాహన

### బి సర్పంచ్ రమావత్ పద్మ నారాయణ



**పి.ఏ. పల్లి, మార్చి 09 (సామాజిక తెలంగాణ) :** పర్యావరణానికి పెనుముప్పుగా మారిన సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను తరిమికొట్టాలని, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పెద్దగట్టుతండా గ్రామ సర్పంచ్ శ్రీమతి రామావత్ పద్మ నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పి.ఏ. పల్లి మండలం పెద్ద గట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని కిరాణా షాపుల యజమానులకు ప్లాస్టిక్ నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు పంచాయతీ కార్యదర్శి పగడాల మహేందర్ మాట్లాడుతూ.. ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ (సింగిల్ యూస్ ప్లాస్టిక్) భూమిలో కలవడానికి వందల ఏళ్లు పడుతుందని, ఇది భూగర్భ జలాలను కలుషితం చేయడమే కాకుండా పశుపక్షాదుల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని హెచ్చరించారు. బిబిగ్రామంలోని కిరాణా షాపుల్లో ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తక్షణమే నిలిపి వేయాలని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బిబివినియోగదారులు కూడా మార్కెట్‌కు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వస్త్ర సంచులను వెంట తెచ్చుకోవాలని సూచించారు. బిబిప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే క్యాన్సర్ వంటి భయంకరమైన వ్యాధుల గురించి MLHP రామావత్ వనిత మరియు ఆశ వర్కర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామావత్ అనిల్, రామావత్ జ్యోతి, రామావత్ బాలమణి, ఆశ వర్కర్ స్పైలా, VOA దాస్రియ, MLHP రమావత్ వనిత, పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు రామావత్ నారాయణ, వీరబోయిన లింగయ్య, రామావత్ నరేష్ మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతిజ్ఞ చేశారు.

## గురుకులం సరస్వతిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నాగార్జునసాగర్, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు వ్రాయుటకు సంసిద్ధమైన సమయంలో సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలో రామానుజమ్ పూజారి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. పదవ తరగతి లో మంచి మార్కులతో విజయం సాధించాలని విద్యార్థులు అమ్మవారిని కోరుకున్నారు.

## చిన్నంబావిలో ఎస్ఐ ఎ. నాగరాజు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు



**వనపర్తి జిల్లా, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :** వనపర్తి జిల్లా చిన్నంబావి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రధాన రహదారులపై ఎస్ఐ ఎ. నాగరాజు స్వయంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మరియు అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రోడ్డుపై వెళ్తున్న గూడ్స్ వాహనాలు, ట్రాక్టర్లు మరియు ఇతర వాహనాలను ఆపి, డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రైవర్ల లైసెన్సులు, వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా పరిమితికి మించి లోడును రవాణా చేయవద్దని, ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని వాహనదారులకు సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ ఏ. నాగరాజు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూగులోతు శ్రీరామ్ నాయక్

### నాయకుల సమక్షంలో సందడిగా జరిగిన వివాహ వేడుక



**కురవి, మార్చి 9 సామాజిక తెలంగాణ):** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో లునావత్ అరవింద్ నాయక్ -- ప్రశాంతి రాథోడ్ వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూగులోతు శ్రీరామ్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఆయన రాకతో వివాహ వేడుకకు మరింత ప్రాధాన్యత ఏర్పడింది. బంచరాయితండకు చెందిన బిఆర్ఎస్ నాయకులు లునావత్ సుందర్ నాయక్ కుమారుడు లునావత్ అరవింద్ నాయక్ వివాహం ప్రశాంతి రాథోడ్‌తో సంప్రదాయ పద్ధతిలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. వివాహ వేడుకకు హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూగులోతు శ్రీరామ్ నాయక్ నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గూగులోతు సిరి నాయక్, బానోత్ బాబు నాయక్, భూక్య భరత్ నాయక్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు, బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై కొత్త దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలో సాంప్రదాయ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించగా, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని వేడుకను మరింత వైభవంగా తీర్చిదిద్దారు. వధూవరులకు అందరూ ఆశీస్సులు అందిస్తూ వారి జీవిత ప్రయాణం ఆనందంగా సాగాలని కోరుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఫైవ్ ఇంక్లైన్ మదీనా మసీద్‌లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**గోదావరిఖని, మార్చి 09 (సామాజిక తెలంగాణ) :** ఇఫ్తార్ విందులో ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి స్థానిక ఫైవ్ ఇంక్లైన్ మదీనా మసీద్ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ పార్టీ కీ నన్ను ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు ధన్యవాదాలు తెలుపుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు సోదరీమణులు కఠోర దీక్షతో అందరు కూడా ప్రతిరోజు ఎంతో కష్టంతో శ్రద్ధతో ప్రతిరోజు కూడా నీతి నిజాయితీతో రంజాన్ మాసం లో రోజా దీక్ష తీసుకొని నెల రోజుల పాటు ఉపవాసం ఉండి రంజాన్ పండుగ జరుపుకుంటారని తెలియజేశారు.. అదేవిదంగా ఈరోజు ఇఫ్తార్ విందులో పాల్గొన్న సోదరులకు ప్రత్యేకమైన ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ మైనార్టీ సోదరులందరూ ఐక్యమత్యంగా ఉంటూ ఆనందంగా జీవించాలని ఆ అల్లా దీవెనలు ఆశీర్వాదాలు మా ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడానికి ఎల్లవేళలా ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోదీన్ పాషా



**జగిత్యాల, మార్చి 09 (సామాజిక తెలంగాణ) :** ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఖుతుబోదీన్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని అన్నారు. నిందితులు ఎంతటివారైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేశారని, అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో విగ్రహాన్ని పునరుద్ధరించామని తెలిపారు. అలాంటి విగ్రహంపై మళ్లీ ఇలాంటి చర్యలు చేయడం అనైతికమని పేర్కొన్నారు. భారతదేశానికి వన్నె తెచ్చిన ప్రధానుల్లో రాజీవ్ గాంధీ ఒకరని, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఇలాంటి చర్యలకు పాల్పడిన నిందితులను ఉపేక్షించబోమని హెచ్చరించారు.

## పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో మహిళల డిమాండ్

### ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప



**హనుమకొండ జిల్లా, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** హనుమకొండ జిల్లా సమ్మయ్య నగర్ లో ఐద్వా ఆధ్వర్యంలో విపరీతంగా పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం పేదలపై భారాలు వేయడం సమస్యను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యారని గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం జరిగింది.

## మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ని పరామర్శించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** నందిపేట్ మండలం లోని సిహెచ్ కొండూరు గ్రామంలో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ రాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నారు. వారిని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం పరామర్శించి ఆయన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సర్పంచ్ భోజేందర్,సిహెచ్ కొండూరు సర్పంచ్ దేవదాసు, నందిపేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంద మహిపాల్, ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బైండ్ల ప్రశాంత్,మండల నాయకులు హరీష్,తుక్కన్న, పిప్పర సాయి రెడ్డి,ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్లు గంగూలీ, డైరెక్టర్లు శేఖర్ రెడ్డి,వాసు, కొంతశీ మురళి,చిట్టి రెడ్డి, ఏలియా రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి మార్చి 9, (సామాజిక తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం మందమరి మండలంలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వతేదీవరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని,క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ,మండల, నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న పైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు.ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థులసంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక భాగంగా స్వచ్ఛతనం పచ్చదనం

### ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా చూడాలి సర్పంచ్ ఆరూరి నరేష్




**మాడుగులపల్లి, నల్గొండ, మార్చి 9 (సామాజిక తెలంగాణ):** మాడుగుల పల్లి మండలం కేంద్రం లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ ఆరూరి నరేష్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలను మరియు చెత్తచెదారం ఎత్తివేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డులు, ఉచిత విద్యుత్తు, ప్రతి పేదవాడికి అందే విధంగా చూడాలి అన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని వారు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సమస్య వెంటనే పరిష్కారం జరుగుతుంది అని అన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఒక దగ్గరే వేసి ప్రకృతి, పర్యావరణాన్ని, పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామ ప్రజలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్, చెక్కులు రంజాన్ గిఫ్ట్ లు పంపిణీ చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,రంజాన్ గిఫ్ట్ కార్యక్రమంలో సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్మూర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అన్ని మతాల వారు ఎక్కడ కూడా ప్రశాంతంగా లేరు అని అన్నారు. కేవలం భారత దేశంలో మాత్రమే అన్ని వర్గాల వారు భయం లేకుండా రక్షణ వ్యవస్థ లో సంతోషంగా ఉన్నారు అని అన్నారు. 102దేశాలతో భారత దేశం కు మంచి సంబంధాలు ఉన్నాయి అని అన్నారు.మనకు దేశం ముఖ్యం కులాలు,మతాలు







కాదు అభివృద్ధి కావాలి అంటే ఐక్యంగా ఉంటే మాత్రమే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. గెలిచిన కౌన్సిలర్లు అందరికి తన తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మూర్ అభివృద్ధి జరగాలి అంటే అన్ని పార్టీల వారు వస్తేనే సాధ్యం అని అన్నారు. 50 మంది మహిళ లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, 15మంది లబ్ధిదారులకు షాది ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోనె లహరి రఘు,వైస్ ఛైర్మన్ వెంకట్ రెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు, యమాద్రి భాస్కర్, ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఓసి అందజేసిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన బండి రవికుమార్ కి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోక అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ సింగిరెడ్డి మోహన్ ఆధ్వర్యంలో బండి రవికుమార్ కి 1,50,000 ఎల్ ఓ సి ని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సోమవారం ఎల్ఓసిని ఖానాపూర్ గ్రామానికి చెందిన బండి రవికుమార్ కు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుంకర రవికుమార్,బండి సుశాంత్, మేర లింబాద్రి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేక్ కాలనీ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కనుల పండుగ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**సనత్ నగర్, మార్చి 09 (సామాజిక తెలంగాణ) :** సనత్ నగర్ జేక్ కాలనీ విజయ గ్రాండియర్ అపార్ట్మెంట్ ప్రాంగణంలో దేవదాయ శాఖ మాజీ సహాయ కమిషనర్ జక్కాలని ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు వందలాదిమంది మహిళల నడుమ కనీ విని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించారు ముందుగా యాంకర్ గా ఆశాజ్యోతి మహిళలందరినీ ఉత్సాహపరుస్తూ అందరిని డయాస్ మీదకి పిలిచారు ఎస్ అన్నపూర్ణ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ .ప్రభా రెడ్డి ట్రెజరర్ ఎల్. హైమావతి జ్యోతి ప్రజ్వలన చేశారు మహిళా దినోత్సవ వేడుకలు అద్యంతం ఉత్సాహంగా సాగాయి ఈ వేడుకల్లో భాగంగా మహిళలు పరస్పర పరిచయ కార్యక్రమాలు ఆటపాటలు క్విజ్ పోటీలు తాంబోలా ప్రముఖుల ఉపన్యాసాలు కొనసాగాయి, మహిళలు అందరితో సంతోషాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా ఎస్ అన్నపూర్ణ మాట్లాడుతూ ముందుగా అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జేక్ కాలనీలో ప్రతి అపార్ట్మెంట్ నుంచి మహిళలు ఎంతో సంతోషంగా ఈ వేడుకలలో పాల్గొనడానికి వచ్చినందుకు మాకు చాలా ఆనందాన్నిచ్చిందని సంతోషం వ్యక్తపరిచారు, మహిళలు విద్య వైద్య ఉద్యోగ రాజకీయ ఇతర అన్ని రంగాలలో రాణించినప్పుడే సంపూర్ణ అభివృద్ధి జరుగుతుందని అన్నారు, కావున మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించి వారు ఉన్నతమైన స్థానానికి కృషి చేయాలని కోరారు, అలాగే మహిళలు తలుచుకుంటే ఎంతటి కార్యక్రమం అయినా దిగ్విజయంగా పూర్తి చేస్తారని మరొకసారి రుజువు చేశారు నిస్సహాయురాలైన వృద్ధురాలు విజయలక్ష్మి వాళ్ళ మనవరాలు 10వ తరగతి చదువుతున్న సందర్భంగా ఏప్రిల్ లో ఫైనల్ పరీక్షలు ఉన్నందువల్ల ఇంకా 21 వెయ్యి, బ్యాలెన్స్ కట్టాల్సిన పరిస్థితిలో ఆమెకు జక్కాలని ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో వెంటనే స్పందించి ఆమెకు అప్పటికప్పుడే 21000 ఏర్పాట్లు చేశారు వృద్ధురాలు విజయలక్ష్మి ఆనందానికి అవధులు లేవు మనవరాలు చదువుకి సహాయం అందించిన అందరికీ ఆమె ప్రత్యేక ఆశీర్వచనాలు చేశారు, అలాగే వైశ్యరాజు ఆధ్వర్యంలో గోల్డ్ బార్ ఛాలెంజ్ నిర్వహించి గెలుపొందిన మహిళలకు నగదు గిఫ్ట్ కూపన్లు బహుమతులను ప్రధానం చేశారు, ఈ వేడుకలలో సహకరించిన అసోసియేషన్ సంఘం సభ్యులందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ భాగ్యలత, కృష్ణకుమారి, సృజన,జాయింట్ సెక్రటరీస్ అమరావతి, పద్మలత, హరిత, ఉమా, మమత, కీర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ విజయ, సంధ్య, అరుణ జ్యోతి, ఆశాజ్యోతి, సెక్రటరీ స్వర్ణ, కాలనీవాసులు



అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహణ

**టేక్మాల్, మార్చి 09 (సామాజిక తెలంగాణ):** స్వర్గీయ భారత మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ గారు స్థాపించిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ కర్మాగారంలో, ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా యూనియన్ తరపున మహిళా ఉద్యోగస్తులకు బహుమతులు అందజేయడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సంవత్సరం కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐ ఎన్ టి యు సి – ఇండియన్ నేషనల్ డిఫెన్స్ వర్కర్స్ ఫెడరేషన్ – ఓ ఎఫ్ ఎం కె నేషనల్ డిఫెన్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్డనాన్స్ ఫ్యాక్టరీ మెదక్ అడ్మిన్ బిల్డింగ్ హాల్ లో మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, మహిళా ఉద్యోగస్తులకు బహుమతుల ప్రదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సీజీఎం శ్రీ ఎస్ ఎస్ ప్రసాద్, మరియు డీజీఎం / హెచ్ ఆర్,శ్రీ కె సి మోహన్, ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా ఉద్యోగస్తులకు యూనియన్ తరపున అందజేసిన కానుకలను అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ సుబేదార్ మణి కిషన్ గారు, ప్రధాన కార్యదర్శి, శ్రీధర్ రెడ్డి గారు, ఐ ఆర్ మెకానిజం మెంబర్ శ్రీ . నరేందర్ రెడ్డి గారు, జెసిఎం – ఐ స్టాఫ్ సైడ్ లీడర్. రవీందర్ గౌడ్ గారు, జేసీమ్ – ఐవి మెంబర్ శ్రీ లక్ష్మి నారాయణ గారు, సీనియర్ నాయకులు శ్రీ వీర రెడ్డి గారు, శ్రీ మధు శేఖర్ గారు, శ్రీ విట్టల్ రెడ్డి గారు, ఇంద్వఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ మల్లికార్జున్ రెడ్డి




గారు, ఐ ఎన్ డి డబ్ల్యూ ఎఫ్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ రామ్ కోటి గారు, వర్క్స్ కమిటీ మెంబర్ శ్రీ అంకుస్ శర్మ గారు, అలాగే ఐ ఎన్ టి యు సి యువ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు మరియు మహిళా సోదరిమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ఓ ఎఫ్ ఎం కె నేషనల్ డిఫెన్స్ వర్క్స్ యూనియన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఓ ఎఫ్ ఎం కె – ఎన్ డి డబ్ల్యూ యు – ఐ ఎన్




టి యు సి కార్యవర్గ సభ్యులు

## మహిళలకు నారీ శక్తి పురస్కారాలు

**మందమర్రి మార్చి 9, (సామాజిక తెలంగాణ):** మహిళలు సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న పాత్ర ఎంతో గొప్పదని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని టాలెంట్ కల్చరల్ ఆర్ట్స్, సమిష్టి చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వల్లభాపూరపు సూర్యనారాయణ, పున్నమ్మ, ధరణి కోట తిమోతి జ్ఞాపకార్థంగా మందమర్రి శ్రీ చైతన్య పాఠశాలలో అట్టహాసంగా మహిళా దినోత్సవమును పురస్కరించుకొని సోమవారం నారీ శక్తి పురస్కారాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంస్థ నిర్వహుకుడు సునార్కర్ రాంబాబు నేతకాని అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మెంబర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్, డా.బాలాజీ, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు నల్వాల సమ్మయ్య యాదవ్, స్కూల్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా పున్నమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వివిధ రంగాల చెందిన మహిళలు డాక్టర్ పి.భవాని పల్లె దావఖన మెడికల్ ఆఫీసర్, ఉపాధ్యాయురాలు జి. పుష్పలత,న్యాయవాది వకుల, మహిళ కానిస్టేబుల్ పి.సౌజన్య, కూచిపూడి నృత్య గురువులు కాపూడి వసుధ, గట్టు శ్రావణి, తదితరులు నారీశక్తి పురస్కారాలు అందుకున్నారు. శ్రీ చైతన్య మహిళా ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో



ప్రతిభను చాటుకుంటున్నారని సమాజ కట్టుబాట్ల వల్ల ఒకప్పుడు వంటింటికే పరిమితం అయిన మహిళల్లో డా.బిఆర్అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే వంటి వారు మహిళలలో చైతన్యం నింపారని గుర్తు చేశారు. మొట్టమొదటి మహిళా డాక్టర్గా విశేష సేవలందించిన డాక్టర్ ఆనందీబాయి జోషి, అంతరిక్ష ప్రయాణం చేసిన కల్పనా చావ్లా, తొలి మహిళా ఐ పీ ఎస్ అధికారిణిగా కిరణ్ బేడీ తదితరులు కూడా మహిళా లోకానికి ఆదర్శప్రాయులయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జి సునీత, తిరుమల, హెప్సిబా, సాహిత్య, శిరీష, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్

**ధర్మారం సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్ సార్ కి వేములవాడ రాజరాజేశ్వర స్వామి చిత్రపటంతో పాటు అభిషేక లడ్డూ ప్రసాదం వేములవాడ రాజన్న పట్టు వస్త్రంతో సన్మానించిన వికలాంగుడు ఓదెల నరేష్**

సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక పేద కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ సోమవారం సాయి మణికంఠ మాడ్రన్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న చిత్రపటం తో పాటు పట్టు వస్త్రంతో సన్మానించి లడ్డు ప్రసాదం అందించిన వికలాంగుడు ఓదెల నరేష్ 2011 లో ధర్మారం సాయి మణికంఠ మాడ్రన్ హైస్కూల్లో ఆర్ఎస్ ఎస్ లో శిక్షణ పొందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈ రోజు గుర్తు చేసుకున్నారు. సాయి మణికంఠ మోడల్ హై స్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి నాకు సొంత అమ్మ నాన్న లెక్క భావించుకున్న ఓదెల నరేష్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి కృప కటాక్షలతో శబరిమల



అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలతో వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని సాయి మణికంఠ మోడల్ హై స్కూల్ తెలంగాణలోని నెంబర్ వన్ స్థాయిగా ఉండాలని వికలాంగుడు ఓదెల నరేష్ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు.

## దేవులపల్లి రవి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ఎస్ ఆర్ నగర్, మార్చ్ 9 (సామాజిక తెలంగాణ) :**కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవులపల్లి రవి కిరణ్ ఎస్ ఆర్ నగర్ తన స్వగృహ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు అనంతరం దేవులపల్లి రవి కిరణ్ రాజేశ్వరి చేతుల మీదుగా మహిళలతో కేక్ కట్ చేయించి చీరలు బహుకరించారు అనంతరం కమ్మని విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దేవలపల్లి రవికిరణ్ మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుమ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించమని తెలిపారు జిహెచ్ఎంసి కార్మికులతో చేయించి భోజనాలు ఏర్పాటు చేసి వారికి చీరలు బహుకరించడం జరిగిందని ఆడపడుచుల తో ఆనందాన్ని పంచుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు ఈరోజు జిహెచ్ఎంసి కార్మికులు పనులతోనే వీధులు చాలా అందంగా ఉంటున్నాయని సిటీ చాలా పరిశుభ్రతగా ఉంటుందని వారి సేవలు వెలకట్టలేనివని కొనియాడారు, ఈ కార్యక్రమంలో అమీర్పేట్ డివిజన్ మాజీ ప్రెసిడెంట్ ఎస్ఎస్ రావు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, కృష్ణమోహన్ కటకం భాస్కర్, సత్యనారాయణ, రాజేష్, కాంగ్రెస్ సీనియర్ మహిళలు అమీర్పేట్ డివిజన్ మహిళ ప్రెసిడెంట్ రాజరాజేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ దేవి, జాయింట్ సెక్రెటరీ అనిత, సెక్రటరీ సునీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీ, బల్కంపేట ఎల్లమ్మ ఆలయ పాలక మండలి సభ్యురాలు అమృత తదితరులు పాల్గొన్నారు.

## మాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎన్నికైన దేవర




**వనపర్తి జిల్లా, మార్చి 9 (సామాజిక తెలంగాణ):** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామానికి చెందిన యంగ్ మైండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు దేవరపోగు వెంకట రమణ (దేవర) తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో బహుజన సాహిత్య అకాడమీ వారు నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలందించినందుకు గాను మరియు యంగ్ మైండ్స్ ఫౌండేషన్ సంస్థ ద్వారా వివిధ కార్యక్రమాలు చేయుటకు సిద్ధంగా ఉన్నందుకు వారికి జాతీయ అవార్డుకు ఎన్నికైనట్లు బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఎన్నిక పట్ల దేవరపోగు వెంకటరమణ ఆనందం వ్యక్తం చేస్తూ, తనకు సహకరించిన కుటుంబ సభ్యులు, గురువులు మరియు స్నేహితులకు ప్రత్యేకంగా బహుజన సాహిత్య అకాడమీ వ్యవస్థాపకులు నల్లా రాధాకృష్ణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి మరియు ప్రాంతానికి ఇది గర్వకారణమని స్థానిక ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల ఉక్కు పాదం

### రెండు ట్రాక్టర్ల డ్రైవర్లు, యజమానిపై కేసు నమోదు



**జగిత్యాల, మార్చి 9 (సామాజిక తెలంగాణ):** మల్లాపూర్ మండలం గుండంపల్లి ఒర్రె నుండి ఇసుకను అక్రమంగా దొంగలించి రెండు ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇద్దరు డ్రైవర్లు మరియు ఒక యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. గుండంపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్లు వల్లేపు మణికుమార్, పొంగేవాడు సంతోష్ తమ యజమాని జక్కుల రాకేష్ ఆదేశాల మేరకు రెండు ట్రాక్టర్లలో ఇసుకను గుండంపల్లి నుండి ఇబ్రహీంపట్నంకు తరలిస్తుండగా ఇబ్రహీంపట్నం గ్రామ శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఇందులో ఒక ట్రాక్టర్ నంబర్ T 21 G 4242 కాగా, మరో ట్రాక్టర్‌కు నంబర్ లేకపోవడం గమనార్హం. ఈ విషయమై ఇబ్రహీంపట్నం జీపీఓ సుంకం తిరుపతి ఫిర్యాదు మేరకు ఇద్దరు డ్రైవర్లు మరియు రెండు ట్రాక్టర్ల యజమాని జక్కుల రాకేష్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్,బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులను తొలగించి విగ్రహాల ఆవిష్కరణ చేయాలి



**కరీంనగర్, మార్చి 9 (సామాజిక తెలంగాణ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ఎల్ ఎండి కాలనీ పోలీస్ స్టేషన్ ప్రక్కన బస్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరియు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులను వెంటనే తొలగించాలని ఈరోజు మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ స్పందిస్తూ అంబేద్కర్ స్పూర్తికి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్యే అయినటువంటి రసమయి బాలకిషన్ పరుష పదజాలంతో ఆర్టీసీ ఎండీ అయినటువంటి సజ్జనార్ గారిని బూతు మాటలు తిట్టడం వలన మహానీయుల విగ్రహావిష్కరణ ఆలస్యమైందని, తప్పకుండా విగ్రహాల ముసుగులు తొలగించి ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపిస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు కనకం రాములు గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్ గారు, నుస్తులాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు, పొన్నాల చిరంజీవి గారు, ఉద్యమకారుడు నరేష్, దావు అనిల్, దళిత నాయకులు అల్వాల అనిల్, బీసీ సంఘం నాయకుడు శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆరోగ్యకర జీవన విధానంపై అవగాహన రన్



**నాగార్జునసాగర్, మార్చి 9 (సామాజికతెలంగాణ) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యమే మహాభాగ్యం అనే సందేశంతో సోమవారం ఉదయం 7 గంటలకు నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి హిల్ కాలనీ మెయిన్ బజార్ వరకు నందికొండ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్ జెండా ఊపి 5కే రన్ ను ప్రారంభించారు. అనంతరం హిల్ కాలనీ మెయిన్ బజార్ లో మానవహారం చేశారు. సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించడం పారిశుధ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టే దిశగా అడుగులు వేస్తున్నామని 99 రోజులు పాటు ఈ ప్రత్యేక కార్యచరణ కొనసాగుతుందని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రతకు ప్రాధాన్యమిచ్చి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్, కౌన్సిలర్ లు, మున్సిపల్ సిబ్బంది ,పారిశుద్ధ్య సిబ్బంది, స్థానిక యువతి యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# దృఢమైన యువత - బలమైన భారత్ లక్ష్యంతో “ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో

### క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం






**పాలమూరు, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ గారి నేతృత్వంలో నిర్వహించనున్న “ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో” క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణతో పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆలోచనలతో ప్రారంభమైన “సంసద్ ఖేలో” కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సాహం అందించడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు భావన పెంపొందించి బలమైన భారత దేశ నిర్మాణానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. పాలమూరు పార్లమెంట్ పరిధిలో నిర్వహించనున్న ఈ క్రీడా పోటీలలో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలు నిర్వహించ బడనున్నాయని తెలిపారు. 16 సంవత్సరాలు పైబడిన యువకులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. మార్చి 9 నుండి 24వ తేదీ వరకు జట్ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ జరుగుతుందని, అలాగే ఏప్రిల్ 9 నుండి 24వ తేదీ వరకు క్రీడా పోటీలు నిర్వహించబడనున్నాయని తెలిపారు. కాబట్టి యువకులు మరియు క్రీడాకారులు పెద్ద ఎత్తున ఆన్‌లైన్ ద్వారా జట్లు నమోదు చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, మురళి, మల్చం ఇస్నత్, శ్రీనివాస్, శ్రీనివాస్ చారి,మోహన్ సింగ్,లక్ష్మీకాంత్ రెడ్డి,ప్యాట అశోక్,లష్కర్ నాయక్, మహేందర్ రెడ్డి, రాజు, వడ్ల అరవింద్, మఠం ఋషి కేష్, సుధాకర్ అప్పా, క్యామ మహేష్, రాజేశ్వరి, సందీప్ యాదవ్, వినోద్ నాయక్, మహేష్, రఘు గౌడ్, రామకృష్ణ యాదవ్, అనిల్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, గజ్జల ప్రవీణ్, బల్ రెడ్డి, భాస్కర్ పటేల్, కొత్త సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూములపై కబ్జా యత్నం

### కలెక్టర్‌కు గ్రామస్థుల ఫిర్యాదు
### 41 ఎకరాల విలువైన భూమిపై రికార్డుల తారుమారు ఆరోపణలు
### పేదలకు కేటాయించాల్సిన భూమిపై రియల్ ఎస్టేట్ దళారుల కన్ను










**మహబూబాబాద్ జిల్లా, మార్చి 9 (సామాజిక తెలంగాణ):** పేదలకు పంపిణీ చేయాల్సిన భూదాన్ భూములపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ మహబూబాబాద్ పట్టణ పరిధిలోని బేతోలు గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించారు. కోట్ల రూపాయల విలువైన భూములను కొందరు దళారులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై సామాజిక కార్యకర్త షేక్ ఖాదర్ బాబా ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం బేతోలు గ్రామ రెవెన్యూ పరిధిలోని కోడేసెలబోడు ప్రాంతంలో భూదాన్ యజ్ఞం బోర్డుకు చెందిన విస్తారమైన భూములు ఉన్నాయి. సర్వే నెంబర్ 56లో 20.34 ఎకరాలు, సర్వే నెంబర్ 280లో 20.33 ఎకరాలు కలిపి మొత్తం 41.27 ఎకరాల భూదాన్ భూమి ఉందని గ్రామ పెద్దలు వివరించారు. ఈ భూములను గతంలో సమాజంలోని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలనే ఉద్దేశంతో భూదాతలు దానం చేసినట్లు తెలిపారు. అయితే కాలక్రమేణా ఈ భూములు పేదలకు చేరకుండా అలాగే మిగిలిపోయాయని గ్రామ ప్రజలు చెప్పారు. గతంలో ఈ ప్రాంతానికి పెద్దగా విలువ లేకపోయినా ఇటీవల భూముల ధరలు ఒక్కసారిగా పెరగడంతో ఈ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు కన్నేశారని వారు ఆరోపించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎకరానికి కోటి రూపాయలకుపైగా ధర ఉండటంతో కొందరు దళారులు అధికారులతో కుమ్మక్కై రెవెన్యూ రికార్డులను మార్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారని గ్రామస్థులు పేర్కొన్నారు. ఇక ఈ భూమిలో ఉన్న గుట్టను భారీ యంత్రాలతో తవ్వి మట్టిని ట్రాక్టర్ల ద్వారా తరలించి విక్రయిస్తున్న ఘటనలు కూడా జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. గుట్టను పూర్తిగా చదును చేసిన తర్వాత ఆ భూమిని చిన్న చిన్న స్థలాలుగా విభజించి విక్రయించే కుట్ర జరుగుతోందని వారు ఆరోపించారు. ఈ చర్యల వల్ల భూదాన్ యజ్ఞం యొక్క అసలు లక్ష్యం పూర్తిగా దెబ్బతింటోందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల ఈ భూములకు సంబంధించి భూపోర్టల్‌లో ఒక దరఖాస్తు నమోదు అయినప్పటికీ, గ్రామానికి సంబంధం లేని వ్యక్తులు అక్రమంగా తమ పేర్లను నమోదు చేసుకున్నారని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్రమంగా పొందిన పాసుబుకులు, భూపోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మరియు ఇతర రికార్డులను రద్దు చేయాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ బాబా మాట్లాడుతూ భూదాన్ భూములు పేదల కోసం ఏర్పాటైన సామాజిక సంపద అని అన్నారు. అలాంటి భూములను కొందరు వ్యక్తులు స్వార్థ ప్రయోజనాల కోసం ఆక్రమించుకోవడం చాలా దురదృష్టకరమని తెలిపారు. అధికారులు వెంటనే స్పందించి పూర్తి స్థాయి విచారణ జరిపి భూములను రక్షించాలని ఆయన కోరారు. అవసరమైతే గ్రామ ప్రజలు ఉద్యమానికి కూడా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. భూదాన్ భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని పూర్తి సర్వే నిర్వహించి స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని, అనంతరం భూమిలేని పేదలకు నివాస స్థలాలుగా పంపిణీ చేయాలని గ్రామ ప్రజలు జిల్లా అధికారులను విజ్ఞప్తి చేశారు.

## పెద్దమారుర్ లో వార్డు సభ్యుల రెండో విడత శిక్షణ ప్రారంభం

### మండల ఇన్చార్జి ఎంపీడీవో రామస్వామి
### మండల జునియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు




**వనపర్తి జిల్లా, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారుర్ గ్రామ రైతు వేదికలో సోమవారం వార్డు సభ్యుల రెండో విడత శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా మండల ఎంపీడీవో ఇంచార్జ్, మండల పంచాయితీ అధికారి (ఎంపిఓ) రామస్వామి, ఈ శిక్షణా తరగతులకు ఇంచార్జిగా వహిస్తూ మాట్లాడుతూ ఈ రోజు నుండి వరుసగా ఐదు రోజుల పాటు ఈ శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామ అభివృద్ధి, పంచాయతీ రాజ్ చట్టం-2018 మరియు వార్డు సభ్యుల విధులు, బాధ్యతలపై ఈ ఐదు రోజుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ?ఈ శిక్షణా కార్యక్రమంలో మండల పరిధిలోని పెద్దమారుర్, చిన్నామారుర్, వెల్టూర్, కొప్పునూర్, లక్ష్మీపల్లి, కాలుర్, అయ్యవారిపల్లి, చెల్లేపాడు మరియు చిన్నంబావి గ్రామాలకు చెందిన మొత్తం 78 మంది ఎంపికైన వార్డు సభ్యులలో 50 మంది వార్డు మెంబర్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 28 మంది సభ్యులు గైర్హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిఓ మాట్లాడుతూ కేటాయించిన వార్డు సభ్యులందరూ ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి విధిగా హాజరై, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గ్రామ పాలనపై పట్టు సాధించాలని పత్రికా ముఖంగా వారు కోరారు.

## హెచ్.పి.వి. టీకా కేంద్రాన్ని తనిఖీ చేసిన డి.ఐ.ఓ





**నాగార్జునసాగర్, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్ పి వి(హ్యూమన్ పాపులోమా వైరస్) వ్యాక్సినేషన్ సెంటర్ను నలగొండ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి పద్మ సోమవారం సందర్శించి తనిఖీ చేశారు. నాగార్జునసాగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలో బాలికలు అందరు హెచ్ పి వి టీకాను తీసుకునే విధంగా సిబ్బంది చేపట్టవలసిన కార్యచరణను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ హెచ్ పి వి టీకాను మొదటిసారి బాలికలకు ఇస్తున్న సందర్భంగా జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులలో మాత్రమే ఈ టీకాను అందుబాటులో ఉంచామన్నారు. ఏరియా ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉండి వ్యాక్సినేషన్ను పర్యవేక్షిస్తుంటారు. అన్నారు. సాగర్ ఏరియా ఆసుపత్రి పరిధిలోని పెద్దవూర, అనుముల, తిరుమలగిరి సాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆశా వర్కర్లు అర్హులైన బాలికలను వారి తల్లిదండ్రులు తోపాటు సాగర్ లోని హెచ్.పి.వి వాక్సినేషన్ కేంద్రానికి తీసుకొని రావాలని ఆదేశించారు. వారంలో సోమ, మంగళ,గురు, శు క్ర వారాలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటవరకు సాగర్ ఆస్పత్రిలోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్లో హెచ్ పి వి టీకాలు తమ వైద్య సిబ్బంది వేస్తారన్నారు. మహిళల్లో సర్వేకల్ (గర్భాశయ) క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ టీకా ప్రైవేట్ లో సుమారు 4000 రూపాయల వరకు ఉంటుందని తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఈ టీకాను అర్హులైన బాలికలందరూ వేసుకునేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. 14 సంవత్సరములు పూర్తయి15 సంవత్సరములు నిండని బాలికలందరూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడానికి అర్హులన్నారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా సుమారు 21 వేల బాలికలు ఈ టీకా వేసుకోవటానికి అర్హులుగా ఉన్నారన్నారు. ప్రస్తుతము నెలరోజుల పాటు ప్రతి ఏరియా ఆసుపత్రిలో ఈ టీకా అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు. ఆమెతోపాటు వ్యాక్సిన్ కోల్డ్ మేనేజర్ ఉదయ్, యు ఎఫ్ డబ్ల్యు సి వైద్యులు హరీష్, స్టెఫీ, సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగాబాయి, తిరుమల చారి తదితరులు ఉన్నారు.

## ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోబడతాయి తహశిల్దార్ మాలతి




**చిన్న శంకరంపేట్, మార్చి09 (సామాజిక తెలంగాణ) :** మండల పరిధిలోని గవ్వలపల్లి మరియు మదూర్ పర్టిలైజర్ దుకాణాలను మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్టిలైజర్ షాపులోని పలు ఎరువుల విత్తనాల నిలువలతోపాటు పలు రికార్డులను పరిశీలించారు. యూరియాను యాప్ ద్వారా మాత్రమే విక్రయించాలని, నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించరాదని అన్నారు, పరిటిలైజర్ డీలర్లు నకిలీ మందులను అమ్మితే వారి లైసెన్స్ ను రద్దు చేయడమే కాకుండా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వీకేఎస్పి జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వికేఎస్పీ జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట సత్యసాయి మందిర్ లో వైద్య వృత్తిలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ విడియాల సావిత్రి గారిని మరియు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో ముందుంటూ యువతను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపిస్తున్నటువంటి చందా పారిజాతం, గన్ను విశాలక్ష్మి, రామిని భాగ్యలక్ష్మి, గార్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గుండా రాజేంద్రప్రసాద్ వి107 ఏ వైస్ గవర్నర్ తంగళ్ళపల్లి రాజభాస్కర్, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## గ్రామ అభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి

### -ఎంపీడీవో మధుసూదన్



**మంచిర్యాల జిల్లా, భీమారం మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** భీమారంలోని రైతు వేదిక ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యుల శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో టిఓటిల ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలన, స్థానిక సంస్థల బాధ్యతలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం వివరిస్తామని ఎంపీడీవో మధుసూదన్ తెలిపారు. వార్డు సభ్యుల చేతుల్లోనే గ్రామ అభివృద్ధి ఉందన్నారు. గ్రామ అభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సతీష్ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజా మనిషి ప్రజా నాయకుడు శ్రీ పాదరావు పేరు మా ఊరికి పెట్టాలి కలెక్టర్ వినతి పత్రం ఇచ్చిన అడవి సోమనపల్లి గ్రామ సర్పంచి గట్టు దామోదర్ గౌడ్



**గోదావరిఖని, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** ఈరోజు పెద్ద పెల్లి ప్రజావాణి లో కలెక్టర్ కోయ శ్రీహర్ష గారికి అడవి సోమనపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచి గట్టు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో అడవి సోమనపల్లి గ్రామం పేరు మార్చి శ్రీపాదరావు పేరు పెట్టాలని వినతిపత్రం సమర్పించినారు వరదలలో దిక్కు తోచని స్థితిలో ఉన్న మా ఊరికి గూడు కల్పించిన వ్యక్తి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఇంకా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com

## న్నుల పండుగగా గ్రామదేవతలకు బండ్ల ఊరేగింపు

### మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్ గ్రామ సర్పంచ్ సుధాకర్



**టేక్మాల్, మార్చి 9 సామాజిక తెలంగాణ):** మెదక్ జిల్లా టేక్మాల్ గ్రామంలోని దుర్గమ్మ, పోచమ్మ గ్రామ దేవతల జాతర ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. రెండవ రోజైన ।సోమవారం అమ్మవార్లకు ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రంగు రంగుల వస్త్రాలతో, వేప కొమ్మలు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించిన జాతర బండ్లను ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ।డప్పు చప్పుళ్లతో డ్యాన్స్ చేసుకుంటూ ఉత్సాహంగా ఆలయం చుట్టూ బండ్లను ప్రదక్షిణలు చేయించారు. జాతర సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. నేటి రాత్రి నుంచి మూడు రోజుల పాటు వాన దేవుడు అనే వీధి నాటకాన్ని ప్రదర్శించనున్నారు. మంగళ వారం ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. సాయంత్రం గొల్లగూడెం నుంచి బండి శిడి ని ఊరేగింపుగా తీసుకువస్తారు. అధిక సంఖ్యలో ప్రజలు జాతర ఉత్సవాలను చూడటానికి తరలి వస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్, మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుబేదార్ మాన్ కిషన్, ఉప సర్పంచ్, భక్తుల కిషోర్, సాయి శశి గౌడ్, సాగర్, శివ గౌడ్, ఆకులపల్లి పాపయ్య, ధనుంజయ, మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఇదేవిధంగా కలిసికట్టుగా ఉండాలని జాతర ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని సర్పంచ్ సుధాకర్ తెలిపారు.

## డాక్టర్ అనీల్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్



**మహబూబాబాద్, మార్చి 9 సామాజిక తెలంగాణ):** ప్రముఖ దంత వైద్య నిపుణులు, రవిచంద్ర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఆహ్లద్ ఎలైట్స్-90, ఆర్వీ కన్వెన్షన్, ప్లాటినం రెస్టారెంట్, ప్లాటినం లాడ్జ్ సంస్థల అధినేత డాక్టర్ అనీల్ గుప్తకు టియుడబ్ల్యూజే (ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అనీల్ గుప్త వైద్య రంగంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో ఆయన చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. అలాగే పలు రంగాల్లో సంస్థలను విజయవంతంగా నడుపుతూ స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. డాక్టర్ అనీల్ గుప్తకు దీర్ఘాయుష్షు కలగాలని, మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు, అభిమానులు కూడా డాక్టర్ అనీల్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీసువారి కళాబృందం చే అవగాహన సదస్సు



**పెద్దవంగం, మార్చ్09 (సామాజిక తెలంగాణ) :** పెద్దవంగర సోమవారం అవుతాపురం గ్రామంలో, పోలీస్ కళ జాగృతి బృందం, మహబూబాబాద్ వారిచే అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ప్రజలకి సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, గుట్కా, మద్యపానం ,గంజాయి వాడకం వాల్ల కలిగే అనర్థలు, చట్టపరమైన చర్యలు, రోడ్డు భద్రత, హెల్మెట్ ప్రాముఖ్యత, విద్య ప్రాముఖ్యత, బాల్యవివాహాలు, dial 100,1930 వాటిపై అవగాహనా కల్పించడం జరిగింది. ప్రజలు పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ పారశాలల బలోపేతానికి మనమందరం కృషి చేయాలి

### మున్సిపల్ చైర్మన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ మార్చి 9 (సామాజిక తెలంగాణ):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూత అందించాలని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ లు అన్నారు . చౌటుప్పల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఓరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్లు వారి చేతుల మీదుగా అందజేశారు., ఈ సందర్భంగా ఏసీపీ, మున్సిపల్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ... విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తుందని పేర్కొన్నారు. చౌటుప్పల్ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యాభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తున్న వరగంటి శ్రీనివాస్ గౌడ్ ను వారు అభినందించారు.



# సాగర్ కాంగ్రెస్ పార్టీకి మారుపేరైన లింగారెడ్డికి పట్టం కట్టేది ఎప్పుడు?



### జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో జోరుగా వినిపిస్తున్న గుసగుసలు
### సీనియర్ నేతగా జిల్లాలో సుదీర్ఘ రాజకీయం అనుభవం

**నాగార్జునసాగర్, మార్చి 9 (సామాజిక తెలంగాణ) :** పదవులు వస్తుంటాయి పోతుంటాయి. కానీ,ప్రజా సేవ అనే యజ్ఞంలో ప్రజలకు ప్రత్యేక సేవలు అందించే నాయకులు కొందరే ఉంటారు. అధికారం ఉన్నా లేకున్నా,ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ, వారి గొంతుకగా నిలిచే వ్యక్తిత్వం కర్ణాటి లింగారెడ్డిది. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ నీడన సామాన్యుడి కష్టమే తన కష్టంగా భావిస్తూ వస్తున్న ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరం నాయకులకు ఒక పాఠం, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, పార్టీ కోసం దశాబ్దాలుగా జెండా మోసిన సీనియర్ నాయకులకు గుర్తింపు విషయంలో ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది అనే ఊహాగానాలు నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీలో వినిపిస్తున్నాయి,ఈ క్రమంలో ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్ణాటి లింగారెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి ఎప్పుడు దక్కుతుందనే అంశం ఇప్పుడు పార్టీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు,కూడా కాంగ్రెస్ వెంటే నడిచిన ఆయనకు ప్రస్తుతం అధికారంలో ఉన్న తరుణంలో తగిన గుర్తింపు ఇంకెప్పుడు లభిస్తుందా అని ఆయన అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు, జిల్లాస్థాయి లో క్రమశిక్షణ గల నాయకుడిగా పేరున్న లింగారెడ్డి కి రాష్ట్రస్థాయి పదవి దక్కుతుందని మొదటి నుంచీ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జిల్లాకు చెందిన కొందరు నేతలకు పదవులు దక్కగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న లింగారెడ్డి పేరు ఎందుకు పెండింగ్‌లో ఉందనేది కార్యకర్తల ప్రశ్న, పదవుల కోసం పాకులాడకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తపించే నాయకుడు లింగారెడ్డి.గతంలో జడ్పీ వైస్ చైర్మన్‌గా ఆయన చేసిన అభివృద్ధి పనులే ఆయన సమర్థతకు నిదర్శనం. అటు సామాన్య ప్రజలు,ఇటు పార్టీ క్యాడర్ ఆయనకు రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించాలని బలంగా కోరుకుంటున్నారు. లింగారెడ్డి లాంటి సీనియర్ నేతలకు గుర్తింపు ఇస్తే అది కేవలం ఆయనకు ఇచ్చే గౌరవం మాత్రమే కాదు, పార్టీ కోసం పాటుపడిన ప్రతి కార్యకర్తకు ఇచ్చే భరోసా అని నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భావిస్తున్నారు.

# మహబూబాబాద్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

### మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపు
### బీజేపీ విధానాలు మహిళలకు అన్యాయం చేస్తున్నాయి: షారు కవిత
### స్త్రీ-పురుష సమానత్వం కోసం మహిళలు ముందుకు రావాలి: పిఓడబ్ల్యూ నాయకులు
### మహిళా హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి: షారు కవిత





**మహబూబాబాద్ జిల్లా మార్చి 9 సామాజిక తెలంగాణ):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుంజ వసంత అధ్యక్షత వహించగా, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షారు కవిత ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల హక్కులు, సమానత్వం, సమాజంలో మహిళల భద్రత వంటి అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా షారు కవిత మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మనువాద భావజాలంతో తమ రాజకీయ ఎజెండాను అమలు చేస్తున్నదని విమర్శించారు. బ్రాహ్మణీయ హిందుత్వ ఆధారిత పార్లమెంటరీ ఫాసిజాన్ని తమ విధానంగా తీసుకుని దేశాన్ని ఆ దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ప్రజలు సంవత్సరాల తరబడి పోరాడి సాధించుకున్న అనేక హక్కులు, చట్టాలను నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం కోసం గతంలో సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో కేవలం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయడం వల్ల కార్మికుల హక్కులు తీవ్రంగా దెబ్బతింటాయని పేర్కొన్నారు. దీని వల్ల కార్మికులు ఆధునిక బానిసలుగా మారే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు. అలాగే ఉపాధి హామీ పథకం గ్రామీణ పేదలకు ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని, దాని స్థానంలో "వికసిత్ భారత్ జి రామ్ జి" వంటి పథకాలను తీసుకురావడం ప్రజల సమస్యలకు పరిష్కారం కాదని అన్నారు. బీజేపీ పాలనలో దేశంలోని అన్ని రంగాల్లో మహిళలకు అభద్రతాభావం పెరిగిందని షారు కవిత విమర్శించారు. మహిళలపై అత్యాచారాలు, హత్యలు, వేధింపులు రోజువారీ సంఘటనలుగా మారుతున్నాయని తెలిపారు. పితృస్వామ్య సమాజంలో పురుష అహంకార ధోరణులు మహిళలను వెనుకకు నెట్టేలా చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని వెంటనే రద్దు చేయాలని, కార్మికుల కోసం ఉన్న 44 చట్టాలను పునరుద్ధరించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ స్త్రీ--పురుష సమానత్వం కోసం నిరంతరం పోరాడుతోందని, మహిళలంతా ఐక్యంగా ముందుకు వచ్చి సమాజ మార్పు కోసం ఉద్యమాలలో పాల్గొనాలని షారు కవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాళ్లు కాంతమ్మ, భాగ్యలక్ష్మి, నందిని, రాణి, అనురాధతో పాటు అనేకమంది మహిళా నాయకురాళ్లు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత పోరాటం అవసరమని వారు పేర్కొన్నారు.

# బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో ఘనంగా ప్రారంభమైన "కంగన్ హల్ - ఫ్యాన్సీ స్టోర్స్"



### స్థానిక ప్రజలకు కొత్త సేవలు... రిబ్బన్ కటింగ్‌తో దుకాణం ప్రారంభం
### సర్పంచుల చేతుల మీదుగా కంగన్ హల్ ప్రారంభోత్సవం
### బయ్యారం బస్టాండ్ సెంటర్‌లో కంగన్ హల్ -- ఫ్యాన్సీ స్టోర్స్ ప్రారంభం

**బయ్యారం, మార్చి 9 సామాజిక తెలంగాణ):** బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో భూక్యా చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "కంగన్ హల్, ఫ్యాన్సీ స్టోర్స్" దుకాణాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు. బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, జెగ్గుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి దుకాణాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన సర్పంచులు స్థానిక వ్యాపారాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని అన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైన ఫ్యాన్సీ వస్తువులు, అలంకరణ సామగ్రి ఒకేచోట లభించడం సంతోషకరమని తెలిపారు. భూక్యా చిట్టిబాబు చేపట్టిన ఈ వ్యాపారం విజయవంతం కావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్, జెగ్గుతండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ, జెగ్గుతండా ఉపసర్పంచ్ గుంజ వీరాస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి పెద్దిని వెంకటేశ్వరరావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, జులకంటి సీతారాం రెడ్డి, నందగిరి భద్రయ్య, తాటి జనార్ధన్, రామగిరి వెంకటేశ్వర్లు, ఆకునూరి సూర్యనారాయణ, పులి మల్లయ్య, మారాం యాకుబ్ రెడ్డి, బీరెడ్డి శ్రీనివాస్, మహిళ కాంగ్రెస్ నాయకురాలు నందిపాటి బవాణి, తుపాకుల సతీష్, తునికిపాటి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కొత్త దుకాణం ప్రారంభం కావడంతో ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి అదనపు కలెక్టర్

### ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
### బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, మార్చి 9 సామాజిక తెలంగాణ):** ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఏ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మి, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్బీఐ ఎల్డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక

### కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచన





**శంషాబాద్, మార్చి 9 సామాజిక తెలంగాణ):** శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను,బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు,అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు,పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు.రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లలితా దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు